# కాంగ్రెస్ వస్తే కరెంటు, నీళ్లకు తిప్పలే

- తెలంగాణ వచ్చాకే గ్రామాలు బాగుపడ్డాయి
- ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు
- లక్ష్మారెడ్డికే మా మద్దతు అంటూ తండావాసుల ప్రతిజ్ఞ



జడ్చర్లటౌన్ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన పోలేపల్లి గ్రామస్తులు

జడ్చర్లటౌన్, నవంబర్ 19 : తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే మా గ్రామాలు బాగుపడ్డాయి.. కరెంటు, నీళ్లకు కష్టాలు లేవు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాలనలో గ్రామాలు బాగుపడ్డాయని, మరింత అభివృద్ధి జరగాలంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని గుర్తించి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నామంటూ జడ్చర్ల, మిడ్జిల్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. అలాగే జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా జడ్చర్ల మండలం కొత్తతండా, మంగలికుంటతండాలకు చెందిన 300 మంది తండావాసులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి మద్దతు ప్రకటించారు. తండాల్లో రోడ్లు, తాగునీటి, కరెంటు సదుపాయాలను కల్పించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మళ్లీ గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడారు. 9 ఏండ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, తండాల్లో అన్ని విధాల అభివృద్ధి జరిగిందని చెప్పారు. పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఒక్కరే ఆలోచించి కార్యక్రమాలను చేపట్టారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. రానున్న పది రోజుల్లో ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి వివరించాలని సూచించారు. బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### మిడ్జిల్‌లో..

మిడ్జిల్, నవంబర్ 19 : సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, మహేశ్, శివ, రాఘవేందర్, బాలస్వామి, లింగం, దేవయ్య, రామచంద్రయ్యతోపాటు మరి కొంత మంది నాయకులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పార్టీ గులాబీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ సుదర్శన్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగిరెడ్డి, వెంకటయ్య, కుమార్, నరేశ్, రాజు, రాఘవేందర్ ఉన్నారు.

### దేవరకద్రలో..

దేవరకద్ర, నవంబర్ 19 : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి వివిధ పార్టీలా నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఆ పార్టీ నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం దేవరకద్ర మండలం అడవి అజిల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు ఆంజనేయులు, రంజిత్‌గౌడ్ పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 19 : మండలంలోని ఉడిత్యాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌గౌడ్ మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, లింగం, నర్సింహులు పాల్గొన్నారు.



దేవరకద్ర : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న ఆయా పార్టీల నాయకులు



బాలానగర్ : బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న శ్రీధర్ గౌడ్



జడ్చర్లలోని 24వ వార్డులో ప్రచారం చేస్తున్న స్ఫూర్తి

## ఇంటింటి ప్రచారంలో లక్ష్మారెడ్డి కూతురు

జడ్చర్ల, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి తరపున ఆయన కుమార్తె స్ఫూర్తి నాగసాల గ్రామంతోపాటు మున్సిపాలిటీలోని 24వ వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోమారు ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, ఎమ్మెల్యేగా లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నవనీత, కొండల్, జ్యోతికృష్ణారెడ్డి, వెంకటయ్య, వెంకటేశ్, జానకిరాములు, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, ఇంతియాజ్ పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ల పరిశీలన

జడ్చర్ల, నవంబర్ 19 : జడ్చర్ల మండలంలోని పోలింగ్ స్టేషన్లను ఆదివారం అదనపు కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు పరిశీలించారు. ఈసారి ఎన్నికల పోలింగ్ స్టేషన్లలో డెకరేషన్ చేసి ఓటర్లను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. జడ్చర్లలోని నాలుగు పోలింగ్ స్టేషన్లలో విధానాన్ని అమలు చేస్తున్నారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని ఇందిరానగర్‌లో అక్కడ పోలింగ్ అధికారులు పూర్తిగా యూత్‌కు సంబంధించిన సిబ్బంది ఉంటారు. అదేవిధంగా బాదేపల్లి ఉన్నత పాఠశాలలో దివ్యాంగ అధికారులు పోలింగ్ నిర్వహిస్తారు. అదేవిధంగా సెయింట్ ఆగ్నస్ ఉన్నత పాఠశాలలో మహిళా అధికారిణులు పోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఈ మూడు పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ అధికారులు యూత్, దివ్యాంగులు, మహిళలు ఇలా అందరు వారే ఉండడం జరుగుతుంది. అదేవిధంగా కావేరమ్మపేట పాఠశాలలో మాడల్ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీటన్నింటిని ఆదివారం రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాల దగ్గర అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట జడ్చర్ల తాసీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 19 : కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా రాష్ట్ర శాసనసభ సాదరణ ఎన్నికల నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్‌కుమార్ మిశ్రా ఆదివారం మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 110, 111, 112 పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఆర్ఐ ఖదీర్ పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం



కొత్తకోట : ప్రచారం చేస్తున్న ఆల మంజుల

కొత్తకోట, నవంబర్ 19 : నిరంతరం ప్రజల సేవలో ఉండే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి దేవరకద్ర ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆదివారం ఆల మంజుల కొత్తకోటలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా మండలంలోని కనిమెట్ట సర్పంచ్ బాలయ్య దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వరెడ్డి సతీమణి ఆల మంజుల సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆల మంజుల బాలయ్యకు గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, నిర్మలారెడ్డి, వాసుదేవరెడ్డి, ప్రశాంత్, బాలకృష్ణరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కొండారెడ్డి, బాలనారాయణ, ప్రశాంత్, వాకిటి బాలారాజు, శ్రీనివాసులు, బుచ్చన్న, రాములుయాదవ్, శేషిరెడ్డి, సురేంద్రచారి ఉన్నారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 19 : రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకునేందుకు ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని జెడ్పీటీసీ మోహన్‌నాయక్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్ అన్నారు. అదివారం మండల కేంద్రంతోపాటు కల్లెపల్లి, గుండ్లపోట్లపల్లి, పలుగు తండాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేసిభారీ లక్ష్మారెడ్డిని మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, నాయకులు బచ్చిరెడ్డి, దేవేందర్, అల్తాఫ్, నర్సింహానాయక్, యాదగిరి, సత్యయ్య, ఆనంద్‌గౌడ్, కిషన్, శ్రీనివాస్, లింగం, అచ్చయ్య పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 19 : నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పట్టం కట్టాలని సింగిల్ విండో డైరెక్టర్ మంజూనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉటుకుంటతండాలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరిస్తూ బీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా జీడిగుట్టతండాలో బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రవిజాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

### నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 19 : మండలంలోని యన్మన్‌గండ్ల, హన్మసానిపల్లి, పుట్టోనిపల్లితండాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, హన్మంతు, రఘువీర్, ఆశన్న, బాలయ్య, హన్మంతునాయక్, భీమయ్య, పాండు, రాములునాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

### దేవరకద్రలో..

దేవరకద్ర, నవంబర్ 19 : బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై బీఆర్‌ఎస్ నాయకులు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయవెంకటేశ్, ముడా డైరెక్టర్ రాజు, మాజీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈసారి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ ఖదీర్‌పాషా, పట్టణ అధ్యక్షుడు బాలరాజు, నాయకులు సత్యం సాగర్, శివనంద్ ఉన్నారు.

### బీఆర్‌ఎస్ గెలిస్తేనే అభివృద్ధి

భూత్పూర్, నవంబర్ 19 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలిస్తేనే గ్రామాల్లో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ముడా డైరెక్టర్ సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని తాటిపర్తిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ ఎంతో ఉపయోగపడ్డాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, సర్పంచ్ వెంకటయ్య, మాజీ సర్పంచులు నారాయణగౌడ్, సత్యనారాయణ, ఫసియోద్దీన్, నాయకులు సాయిలు, అజీజ్, నాగన్న, గౌస్, సుదర్శన్ పాల్గొన్నారు.



నవాబ్‌పేట : హన్మసానిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



రాజాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



దేవరకద్రలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు